కథ

వి.యస్.వి.భారతి

# మాతృదేవోభవ

**ఆఫీసులోకి అడుగు పెట్టగానే ఆ వార్త నా చెవికి క్షణంలో చేరింది. అందులోనూ ఇన్‌స్పెక్షన్ టైంలో ముకుంద రావు ఇలా అమ్మకోసం లీవు పెట్టాల్సి వచ్చిందంటే ఏదో సీరియస్ మేటరై ఉంటుందని నా ఊహ.**

అయినా ఏ సంగతీ కనుక్కుందామని ముకుంద రావు ఇంటికి ఫోను చేస్తే వాళ్ళావిడ చెప్పింది తాపీగా..''వాళ్ళమ్మ కనిపించటం లేదుట. వెతక డానికి బయటకెళ్ళాడంటూ!''

అయినా ఆ కొద్ది సమాచారం నా అంతరంగం లోని ప్రశ్నలకి పూర్తి సమాధానం ఇవ్వలేకపో యింది.

ముకుందరావు మంచివాడే. గడుసుదనం తెలీని మెతక స్వభావి. ఎవరినీ పల్లెత్తుమాట అనడు. తన పనేదో తాను తలొంచుకుని చేసుకుపోతాడు. ఎవరి ప్రవర్తనైనా తన మనసుకి బాధ కలిగిస్తే మౌనంగా తనలో తాను మధనపడిపోతూ ఉండిపోతాడే తప్ప ఎవ్వరినీ ఏమీ ప్రశ్నించడు. అలాంటి మనిషికా ఇలాంటి కష్టం?

అయినా చెప్పాపెట్టకుండా వాళ్ళమ్మ మాత్రం ఎక్కడికి వెళ్ళుంటుందీ? అందులోనూ ఈ వయ సులో ఒంటరిగా! ఒకసారెప్పుడో నాతో ఉన్న చను వుకొద్దీ చెప్పినట్టు గుర్తు. ఇంట్లో అత్తాకోడళ్ళ మధ్య యుద్ధకాండ నడుస్తోందని. ఆవిడ ఇంట్లోంచి వెళ్ళిపోటానికి ఇది నేపథ్యం కాదు కదా! సాయంత్రం ఇటు నుంచే వెళ్ళి పలకరించాలి.

రకరకాల ఆలోచనలు మెదడుని కొరికేస్తుంటే వాటిని బలవంతంగా పక్కకి నెట్టి ఇన్‌స్పెక్షన్‌కి సిద్ధం చేయాల్సిన ఫైళ్ళనీ, పెండింగు వర్కునీ చూసుకోవటంలో మునిగాను.

★ ★ ★

సాయంత్రం ముకుందరావు ఇంటికెళ్ళేసరికి వాడు రెండు చేతుల్తో తల పట్టుకుని సోఫాలో దిగా లుపడి కూర్చున్నాడు.

మెల్లగా వాడిని అసలు సంగతి కదిలించాను.

ఏదో మామూలుగా అందరింట్లో ఉండే అత్తాకో డళ్ళ మధ్య గొడవలేనట. తన అతి మంచితనమే భార్య మాటకి ఎదురు చెప్పనీకుండా చేస్తోందనీ, ఆమె తన తల్లిని చీటికిమాటికి సాధిస్తున్నా ఆమెని మందలించలేని తన అశక్తతనీ, ఇద్దరికీ సర్ది చెప్ప లేక తను మానసికంగా నలిగిపోతున్న పరిస్థితినీ వివరించాడు.

తన మాటలు వంటింట్లో ఉన్న భార్యకిగాని విని పిస్తాయేమో అన్న అనుమానంతో గొంతు బాగా తగ్గించి మాటిమాటికీ ఆ వైపు ఓసారి చూస్తూ చెప్పాడు.

''నిన్న రాత్రి కూడా అవి ఎప్పట్లా మామూలు గొడవలే అనుకున్నాను. కానీ అంత పౌరుషంగా, అంత చీకట్లో అందరూ నిద్రపోయాక అలా ఇల్లు విడిచి బయటికి వెళ్లిపోతుందనీ...'' ఆపై మాట్లా డలేక గుడ్ల నీరు నింపుకున్నాడు.

నేను వాడికి కాస్త ధైర్యం చెప్పి బయటికి బయల్దేర దీసాను. ఇద్దరం కలిసి తెలుసున్న వాళ్ళందరి ఇళ్ళకి వెళ్ళి, వాళ్ళకి అసలు సంగతి చెప్పకుండా చూసొచ్చాం. ఆఖరి ప్రయత్నంగా పోలీసు కంప్లె యింటు ఇవ్వక తప్పలేదు.

వాడిని నా బండిపై ఇంటి దగ్గర డ్రాప్ చేస్తున్న ప్పుడు వాడింట్లో కనిపించిన దృశ్యం ఎందుకో మనసుని కలచివేసింది.

వాడి భార్య ప్లేటునిండా పకోడీలు పెట్టుకుని తింటూ టీవీలో సీరియల్‌ని యమ దీక్షగా చూస్తోంది తనకేమీ పట్టనట్టుగా.

ఇంటికి బయలుదేరిన నన్ను నా మనసు హెచ్చ రించింది. 'రేపో మాపో నీకూ ఇదే పరిస్థితి రావ చ్చేమో' అంటూ.

ఛా అలా ఎన్నటికీ జరగదు. మా అమ్మ నన్ను విడిచిపెట్టి ఎటూ పోలేదు. అలా అనుకున్నాక మనసుకి కొంత ధైర్యం చేకూరింది. అయినా గతంలో జరిగిన కొన్ని సంఘటనలూ, నా భార్య దుడుకు స్వభావం, ఆమె నోటి దురుసువల్ల తల్లి మనసు కష్టపెట్టుకోడం వంటివి కళ్ళముందు మెది లాయి.

ఓరోజు పొద్దున్నే..

''ఏంటండీ? అక్కడ స్టౌమీద పాలు పెట్టి వచ్చి తీరిగ్గా అద్దం ముందు నిలబడి తమరి ముఖార విందం తిలకించుకుంటూ మురిసిపోతున్నారా? పాలు పొంగి మంట కూడా ఆరిపోయి గ్యాసు లీక వుతుందన్న స్పృహ ఏమైనా ఉందా మీకసలు?'' టాపు ఎగిరిపోయేలా అరుస్తోంది రమ్య.

''ఏంటమ్మా? పాలు పొంగబెట్టి ఇక్కడికొచ్చి ఏం చేస్తున్నావు?''

లీటరు పాలు వృధాగా నేలపాలయ్యాయే అన్న బాధతో నేనూ ఎంటరైపోయాను.

చప్పున తలదించుకుంది అమ్మ.

''అది కాదు..కంట్లో ఏదో చిన్న పురుగు పడి మంట పుడుతుంటేను తీసుకుందామని..'' సంజాయితీ ఇస్తున్నట్టు మాటలు కూడదీసుకుం టున్న అమ్మని చూసి నా ఆవేశమంతా పాల పొంగుపై నీటి చుక్క పడ్డట్టు అయ్యింది.

ఆవిడ పరిస్థితి తెలియక తొందర పడినందుకు నన్ను నేను తిట్టుకున్నాను.

మరో రోజు మేమిద్దరం సాయంత్రం ఇంటికి వచ్చేసరికి కుర్చీలో తడిముద్దలుగా ఉన్న బట్టలు పడున్నాయి.

ఇంకేం? రమ్యకో కారణం దొరికింది. ఇక ఊరు కుంటుందా?

''అయ్యో! బట్టలన్నీ ఇలా తడిసి ముద్దయ్యే దాకా ఏం చేస్తున్నట్టు తమరు? బహుశా ఆ దిక్కు మాలిన టి.వి.సీరియల్సు చూడ్డంలో మునిగి పోయి ఉంటారు. నెత్తీనోరూ కొట్టుకుని చెప్పాను. స్టారు కనెక్షను పెట్టించద్దనీ. మాట వింటేగా 'పగల స్తమానం మా అమ్మకి మాత్రం ఏం తోస్తుందీ' అంటూ నా మాట పెడచెవిని పెట్టారు. నా ఖర్మ. అంతా నా మీద కచ్చిగట్టారు. అసలు మా పుట్టింటి వాళ్ళని అనాలి. ఇలాంటి సంబంధం చేసి నందుకు'' ఇలా ఒకదానికొకటి సంబంధం లేని విషయాలు మాట్లాడుతూ కాసేపు నా మీద కూడా విరుచుకుపడుతూ శోకాలు తీసింది రమ్య.

''అయ్యో పాపం! బైట ముసుర్లో తడుచు కుంటూ వచ్చి ఒణుకుతున్నారు. ఇంత వేడి వేడి కాఫీ కాచి పొయ్యాలన్న ధ్యాసైనా లేదు పెద్ద మని షికి. నట్టింట్లో గడకర్రలా ఎలా నిలబడిందో చూడు''

నావైపు ఓసారి చురుక్కుమనేలా చూసి చప్పున

వంటింట్లోకి వెళ్ళింది అమ్మ.

నేను ఎటూ మాట్లాడలేక తలదించుకుని అక్కడే ఉన్న న్యూసు పేపరు చేతిలోకి తీసుకుని ఈ గొడవల్లో నాకేమీ సంబంధం లేదన్నట్టు చదువుతున్నట్టుగా ముఖానికి అడ్డుపెట్టుకుని నటిస్తున్నాను.

వేడి వేడి కాఫీ తెచ్చి మా ఇద్దరికీ ఇచ్చింది అమ్మ.

''పగలల్లా కరెంటు లేదు నేను టి.వి. చూడ్డానికి. మోకాళ్ళు నొప్పులు కదమ్మా. మెల్లగా మెట్లన్నీ ఎక్కుతూ పై డాబా మీదికి వెళ్ళేసరికి వాన పెద్దదై బట్టలన్నీ తడిసిపోయాయి'' బాధగా పలికింది అమ్మగొంతు.

జాలిగా ఆమెకేసి చూసాను.

అత్తగారి సంజాయిషీ ఆలకించిందో లేదో తెలీదు, రమ్య టి.వి. చూస్తూ కాఫీ తాగడంలో నిమగ్నమైంది.

నేను రమ్యకి ఏదో సర్దిచెప్పి అమ్మని సపోర్టు చెయ్యాలనుకున్నా.

'ఎందుకులే.. అనవసరంగా లేనిపోని రాద్ధాంతం సృష్టించి ఇల్లెగిరిపోయేలా అరుస్తుందని' జడిసి నోరుమూసుకున్నాను.

అమ్మ ఏమనుకుందో తనను సపోర్టు చేయనందుకు. నాకేసి ఓసారి సూటిగా చూసి వెళ్ళిపోయింది. ఆ చూపులో నిరసన.. నిర్లిప్తత.. నా ప్రవర్తన, నా చేతగానితనం పట్ల కోటి ప్రశ్నలు.. సూటిగా నా గుండెని చీల్చేస్తూ.

ఇలాంటివే ఎన్నో సంఘటనలు.

అసలు ఎక్కడుందీ లోపం? ఏ కోడలూ అత్తని తన కన్నతల్లిలా ఎందుకు ఆదరించలేదు? అందునా ఈ యువతరం మరీనూ. గతంలో అత్తగార్లే కోడళ్ళని రాచి రంపాన పెట్టేవారట. అది రివర్సయి ఇప్పుడంతా కోడళ్ళ పెత్తనమే.

అటూ ఇటూ నచ్చచెప్పలేక నాలాంటి వాళ్ళు, ముకుందరావులాంటి వాళ్ళూ ఇద్దరిమధ్యా నలిగిపోతూ మానసికంగా కృంగిపోతూ ఉంటారు.

ఇల్లు రావడంతో బ్రేకుపడింది నా వెహికలుకే కాదు, నా ఆలోచనలకి కూడా.

★ ★ ★

''వేలకొద్దీ సంపాదిస్తున్నాం. కానీ ఏం లాభం? కడుపునిండా తినడానికైనా నోచుకోలేదు. ఛీ.. ఛీ! వెధవ బ్రతుకు''

''ఎప్పుడూ ఏదో ఒక దానికి అరుస్తుంటావెందుకు? పనేం లేదా? ఇప్పుడేం జరిగిపోయిందని?''

''నేను పని లేక అరుస్తున్నానా? ఇటు చూడండి. తీసికెళ్ళినది తీసికెళ్ళినట్టే తెచ్చేశాను. కూర మొత్తం ఉప్పు కషాయం. నోట్లో ముద్ద పెట్టగానే వాంతొచ్చేలా అయ్యిందనుకోండి'' నిండుగా ఉన్న టిఫిను డబ్బా మూత తెరిచి నా ముందుకి తోస్తూ చెప్పింది రమ్య.



''నాకు వేసిన కూర బాగానే ఉందే?'' అంటూ ఆ టిఫిను బాక్సులో ఉన్న కూర కొద్దిగా రుచి చూసాను. నిజమే ఉప్పు విషం.

''చూసారా? నేను చెప్తే నమ్మరు మీరు. మీ అమ్మ నా మీద కక్ష గట్టి ఎలా చేసిందో! నేను తినకుండా కడుపు మాడ్చుకుని ఏడవాలని'' ముక్కు చీదేస్తూ లేని కన్నీళ్ళని కొంగుతో ఒత్తుకుంది.

నిజానికి నేను పొద్దున్న స్నానం చేసి బైటికొచ్చేటప్పుడు తను టిఫిన్ డబ్బాలో ఏదో కలుపుతుంటే చూసాను. బహుశా ఉప్పు తక్కువైతే కలుపుతోందనుకుని ఆ సంగతే నేను పట్టించుకోలేదు. రమ్య అటు తిరిగి ఉండటం వల్ల నేను చూసిన సంగతీ

తనకి తెలీదు. అదన్నమాట అసలు సంగతి.

అత్తగారిని సాధించటానికి ఏదో వంక దొరికించుకుని ఇలా అయిన దానికీ కాని దానికీ..!

ఛా! రమ్య మనస్తత్వం ఇదా? ఇంత చీప్ ట్రిక్స్ ప్లే చేసేంతగా దిగజారిపోయిందా? ఆమెని గట్టిగా నిలదీసి మందలించనూ లేను. అలాగని లేని తప్పు అమ్మకి అంటగట్టి భార్యని సపోర్టు చెయ్యలేను.

పోనీ రమ్య పోరు పడలేక అమ్మకి దూరంగా వేరు కాపురం పెడదామా అంటే..ఉన్న ఒక్కగానొక్క కొడుకుని ఇలాంటి పనిచేస్తే..బాగానే ఉండొచ్చు. అటు అమ్మకీ, ఇటు రమ్యకీ మనశ్శాంతి కలిగించిన వాడినౌతానా? కానీ సమాజం? నలుగురూ నానా రకాలుగా సలహాలిస్తూ, గడ్డిపెడుతూ..మరో పక్క భార్యా విధేయుడినని వెటకారంగా చూస్తుంటే అదీ భరించలేను.

సలహాలిచ్చే వాళ్ళకేం తెలుస్తుంది భరించేవాడి బాధ?

రోజురోజుకీ ఇలాంటి చిన్న చిన్న గొడవలే పెద్దవైపోతూ నాకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి.

నాకు ముకుందరావు తల్లి గుర్తొచ్చింది. పాపం! ఎంతగా నలిగిపోయి ఉంటే ఇల్లు విడిచి పెట్టి దిక్కులేనిదానిలా..ఒంటరిగా..అర్ధరాత్రి ప్రయాణమౌతుంది? చెట్టంత కొడుకు చల్లని నీడలో వెళ్ళమారాల్సిన శేష జీవితాన్ని విడిచిపెట్టి ఎక్కడుందో? ఎలా ఉందో!

ముకుందరావుకి ఫోను చేసాను. ఇంతవరకూ ఆవిడ జాడ తెలియలేదన్న సమాధానం విని బాధగా నిట్టూర్చాను.

★ ★ ★

''చూడు రమ్యా! నీకు మా అమ్మంటే ఇష్టం లేదు. ఆవిడ ఇక్కడ ఉండటమూ నీకు సుతరామూ అంగీకారం కాదు. ఇంక ఎందుకు మాటలతో ఆవిడని హింసిస్తూ ఆ ముసలి ప్రాణాన్ని గిలగిల్లాడేటట్టు చేస్తావు? ఇప్పటిదాకా నువ్వు భగ్గుమన్న ప్రతి సంఘటనలో తప్పు ఎవరిది ఎంత ఉందో నాకు బాగా తెలుసు. అలాగని నిన్ను అప్పటికప్పుడు నిలదీసి ప్రశ్నించి నిన్ను నా తల్లి ముందు దోషిగా నిలబెట్టాలని నేను ఏనాడూ అనుకోలేదు. నా మంచితనాన్ని నువ్వు చేతగాని అసమర్ధతగా భావించి మా అమ్మ పట్ల కఠినంగా ప్రవర్తిస్తున్నావు. మీ అమ్మకీ దాదాపు ఇదే వయసుకదా! మీ అన్నయ్యా, వదినా ఆవిడ పట్ల ఇలాగే ప్రవర్తించి ఆవిడ నొచ్చుకునేలా చేస్తే కన్నకూతురిగా నీకెంత బాధగా ఉంటుందో చెప్పు? ఈ వయసులో అమ్మకి పనిభారం తగ్గించి మనశ్శాంతి కలిగించడం కోసం నేను ఓ నిర్ణయం తీసుకున్నాను. త్వరలో అమ్మని వృద్ధాశ్రమంలో చేర్పిస్తాను. అప్పుడు నీకు సంతోషమే కదూ!''

నా మాటలకి రమ్య ఔననిగానీ కాదనిగానీ సమాధానం చెప్పలేదు.

ఆమెలో ఏ స్పందనా లేదు. కానీ ప్రవర్తన మాత్రం చాలా ముభావంగా..నిరసనగా..

''రేపు క్యాంప్‌కి వెళ్తున్నాను. వచ్చాక వృద్ధాశ్రమం వెళ్ళి మాట్లాడతాను. అప్పటిదాకా ఆవిడకి ఏ కష్టం కలగకుండా చూడాల్సిన బాధ్య నీది. సరేనా?''

రమ్య అటువైపు తిరిగి పడుకునుంది మౌనంగా! నిద్రపోతోందో లేదో? అసలు నా మాటలు ఆమె చెవికి ఎక్కి ఉంటాయా?

★ ★ ★

పొద్దున్న ఆరు గంటలకే సూటుకేసుతో బయలుదేరుతుంటే అమ్మ గేటు దాకా వచ్చి సాగనంపింది.

## పొరపాటు

**కొన్నిసార్లు అదృష్టం తలుపుతట్టినా మనం నిర్లక్ష్యంతో వ్యవహరిస్తాం. సినిమా రంగంలో వరుసగా హిట్‌లు వచ్చినా అంతగా తన అవకాశాల్ని వినియోగించుకోలేకపోయిందట సోనాలీబెంద్రే. 'అవును. నాకు సరైన గైడెన్స్ లేకపోవడం వల్ల ఇలా జరిగింది. నేను చాలా పొరపాట్లు చేశాను. లేకుంటే నా ఫిగర్‌కి, నా పెర్ఫార్మెన్స్‌కి ఇంకా ఎన్నో ఛాన్స్‌లు వచ్చేవి. నా విజయావకాశాలు తగ్గాయి. ఇప్పటికైనా తేరుకున్నాను. శంకర్‌దాదా ఎంబిబియస్ సినిమాలో జనం ముందుకి వస్తున్నాను. సెలెక్టివ్ రోల్స్ చేయడానికి ఉద్యుక్తురాలినవుతున్నాను. జరిగినదానికి బాధపడుతూ కూర్చుంటే ఎలా?' అని తనని తాను సముదాయించుకుంటోంది.**



ఆవిడ కళ్ళల్లోకి సూటిగా చూస్తే కోటి భావాలు క్షణంలో చదవగలను. కానీ నాకే ధైర్యం చాలదు మరి.

వెళ్తూ వెళ్తూ ఓసారి వెనక్కి తిరిగి చూసాను జాలి నింపుకున్న కళ్ళతో. అక్కడే నిలబడి ఆ వీధి మలుపు తిరిగేదాక నన్నే చూస్తోంది.

మనసంతా ఏదో తెలీని దిగులు. బాధ! ఎందుకో ఆమెని వదిలి వెళ్ళాలనిపించట్లేదు. ఒక్కసారిగా పసిపిల్లాడిలా ఆమెని చుట్టేసుకుని 'అమ్మా' అంటూ బావురుమనాలనిపిస్తోంది.

ట్రైను ఎక్కానన్న మాటేగానీ నా మనసంతా అమ్మ దగ్గరే ఉంది. గేటుని ఆనుకుని నేను వెళ్ళేదాకా అక్కడే నిలబడిన ఆమె రూపు కళ్ళముందు మాటి మాటికీ కదలాడుతోంది.

రమ్య ఈపాటికి ఏం చేస్తూ ఉంటుంది?

'వృద్ధాశ్రమంలో చేర్పిస్తే నెలకి అదనంగా ఓ వెయ్యి రూపాయల ఖర్చు మీ వల్ల' అంటూ సాధిస్తూ ఉంటుందా?

కిటికీలోంచి వేగంగా వెనక్కి పరిగెత్తే ప్రకృతిని చూస్తున్నా ఈ ఆలోచనలు నన్ను వీడటం లేదు. వీటిని బలవంతంగా అదుపు చేసే ప్రయత్నంగా న్యూసుపేపరు కొని పేజీలు తిరగేయ

## ఇమేజ్‌ని డామేజ్ చేసుకోలేను

'ఎన్ని ఆఫర్లు వచ్చినా నా మనసుకు నచ్చిన సినిమాల్నే ఎంపికచేసుకుంటాను. ఏవేవో సినిమాల్లో చేసి నా ఇమేజ్‌ని డామేజ్ చేసుకోలేను' అంటోంది మాజీ విశ్వసుందరి దయానా హైడెన్. 'అవకాశాల కోసం నేను సెక్సీగా నటించను. నా ఇమేజ్‌కి తగ్గట్టుగా కమర్షియల్‌గా నటిస్తాను. ఈరోజు అవకాశాల కోసం కొంచెం వెసులుబాటు ఇస్తే ఆ తర్వాత అలాగే ఉండిపోవాల్సి వస్తుంది'అని తన భయాన్ని వెళ్లబుచ్చుతోంది దయానా.

సాగాను.

'హుస్సేను సాగర్‌లో వృద్ధమహిళ శవం'

హెడ్‌లైను చూసి ఉలిక్కిపడి దాని కింద వార్త చదివాను.

'కన్నబిడ్డల ఆదరణ కరువై ఓ వృద్ధమహిళ జీవితంపై విరక్తి చెంది రెండు రోజుల క్రితం హుస్సేను సాగర్‌లో దూకి ప్రాణాలు విడిచిందనీ, గుర్తు పట్టలేనంతగా శరీరం ఉబ్బిపోయిందనీ..పోలీసు స్టేషనులో ఇవ్వబడిన కంప్లయింట్‌ని బట్టి ఆవిడ ఒంటిపై ఉన్న చీరను బట్టి ఆవిడ ఫలానా సంస్థలో పనిచేసే అకౌంటెంటు ముకుందరావుకి తల్లి అని గుర్తించారు'' అని రాసుంది.

గుండె పిండేసినట్లైంది. ఎంత దారుణమైన పరిస్థితి? తల్లిని అనాథగా మార్చి దిక్కులేని చావుకి గురిచేసిన ఆ కొడుకుకి ఇక పుట్ట గతులుంటాయా? తాము కూడా భవిష్యత్తులో వృద్ధులవుతామనీ, తను పిల్లలనుంచి ఇలాంటి నిరాదరణ ఎదురైతే తమకీ ఇలాంటి గతి ఏర్పడుతుందనీ ఎందుకు ఆలోచించరు?

ఆ రాత్రంతా పీడకలలే. రమ్య పోరు పడలేక అమ్మ ఇంట్లోంచి ఎటో వెళ్ళినట్లు..నేను వీధులెంట వెతుకుతూ చెట్లు, గుట్టలూ గాలిస్తున్నట్లు...


★ ★ ★

ఈ పదిరోజులూ క్యాంపులో చాలా అసహనంగా గడిపాను. రమ్య వల్ల అమ్మకీ అలాంటి పరిస్థితి ఏర్పడుతుందా? కన్న కొడుకుని నేనుండగా అమ్మ అనాథ వృద్ధ మహిళగా ఎలా రోడ్డున పడుతుంది?

నాకు ఇంకా జ్ఞాపకం. చిన్నపిల్లాడిగా ఉన్నప్పుడు నాకు ఒంట్లో ఏ కాస్త నలతగా ఉన్నా పచ్చి మంచి నీళ్ళు కూడా తాగకుండా కంటికి రెప్పలా కాపాడేది.

పదేళ్ళ వయసులో టైఫాయిడ్ జ్వరం వస్తే నా కోసం ఎంత తల్లడిల్లిపోయిందో! చివరికి నేను కోలుకునేసరికి తాను సగంటులా తయారైంది.

ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో అకౌంట్సు ట్యూషను కోసం రోజూ సాయంత్రం పక్క ఊరెళ్ళి వస్తూండేవాడిని. ఓరోజు అమావాస్య చీకటి రాత్రి రోడ్డుకి అడ్డంగా పడున్న పాముని చూసుకోకుండా తొక్కేస్తే అది బుస్సుమని కాటేసింది.



భయంతో ఇంటికి పరుగున వచ్చి సంగతి చెప్పి స్పృహ తప్పి పడిపోయాను. అమ్మ ఓ పక్క గాభరా పడుతూనే ప్రథమ చికిత్స చేసింది. పాము గాట్లకి అటూ ఇటూ గట్టిగా బట్ట బిగించి కట్టింది. ఆరోజుల్లో ఆమె తరచు నోటి పూతతో బాధపడుతూ ఉండేది. అయినా తన ప్రాణాలకి తెగించి పాము కరిచిన చోట గాయం చేసి నోటితో రక్తం పీల్చి పీల్చి ఉమ్మేసి నా ప్రాణం కాపాడింది. కానీ తన ప్రాణం మీదికి తెచ్చుకుంది. నోటి పూత ఉన్న కారణంగా విష ప్రభావం ఆమెకీ కొద్దిగా పాకింది.

ఆ తర్వాత ఆమె కోలుకోటానికి కొన్ని రోజులు పట్టింది.

అలాంటి అమృతమూర్తి అమ్మని... 'నో! వీల్లేదు. ఆరు నూరైనా అమ్మని అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించేది లేదు. బ్రతికున్నంత కాలమూ నాతోనే ఉంటుంది.

ఈ వృద్ధాప్యంలో సేవ చేసి కొడుకుగా ఆమె ఋణం తీర్చుకుంటాను.

ఈ విషయంలో రమ్య వ్యతిరేకత చూపించినా సరే నా నిర్ణయాన్ని ఖచ్చితంగా అమలు చేసి తీర్తాను' అని దృఢంగా అనుకున్నాక మనసు కుదుట పడింది.

ఇకపై అమ్మని వదిలి ఒక్కరోజు కూడా ఉండకూడదు.

అనారోగ్య కారణమని వంక పెడుతూ ఇకనుంచి క్యాంపులకి కూడా స్వస్తిపలకాలి. ఇన్నాళ్ళ నా నిర్లక్ష్యానికి, ఆవిడ పట్ల నా ప్రవర్తనకి ఎంతో సిగ్గుగా ఉంది.

నా మనసులోని భావాలన్నీ ఆవిడకి చెప్పేసి క్షమాపణ కోరి ఈ భారాన్ని తగ్గించుకోవాలి. అమ్మ మనసు కదా! ఇట్టే క్షమించేస్తుంది. ఇకపై చేతగాని చవటలా అన్నిటికీ తలూపుతూ భార్య కొంగు పట్టుకు తిరిగే విధేయుడ్నై చచ్చినా ప్రవర్తించను. ఈ ప్రపంచంలో నాకు నా తల్లి తర్వాతే భార్యైనా ఎవరైనా!

ఎప్పుడెప్పుడు ఇంటికెళ్ళి అమ్మని కలుస్తానా అని నాలో ఎడతెగని ఆరాటం.

నెమ్మదిగా గడిచే కాలాన్ని తిట్టుకుంటూ రోజులు లెక్కపెట్టుకుంటూ క్యాంపు పనులు పూర్తి చేసాను.

★ ★ ★

తిరనాళ్ళల్లో తప్పిపోయిన పిల్లాడు తల్లిని చూడాలని తహతహలాడినట్లుగా ఉంది నా పరిస్థితి. అమ్మని చూడాలని ఎంతో ఆశతో రెక్కలు కట్టుకుని ఆఘమేఘాల మీద ఇంటిముందు వాలాను.

దగ్గరగా వేసి ఉన్న తలుపు నెమ్మదిగా తోసాను.

లోపలి దృశ్యం..నేను శిలా ప్రతిమ అయేలా.

వచ్చింది నా ఇంటికేనా అసలు? పొరపాటున పక్కింటికిగానీ..

కలో నిజమో నమ్మకం కలగడం కోసం నన్ను

నేను గిల్లుకుని 'అది' నిజమే అని నిర్ధారించుకున్నాను.

ఎదురుగా..నా కన్నుల పండుగగా..

నేను నిత్యం కలగనే కమ్మటి దృశ్యం ఇలా కళ్ళెదుట ఆవిష్కృతమైనట్టుగా..పిడికెడంత గుండెలో కడలి అంతటి ఆనందం ఇమడలేకపోతుంటే..ఇన్నాళ్ళుగా నేను పడ్డ టెన్షనూ, బాధ ఒక్కసారిగా ఎగిరిపోయి మనసంతా తేలికగా దూదిపింజలా అయిపోతుంటే..

అమాంతం ఒక్క పరుగున వచ్చి రమ్యని నిలువెల్లా వాటేసుకుని గట్టిగా ముద్దు పెట్టుకున్నాను పక్కనే అమ్మ ఉందన్న స్పృహ కూడా లేకుండా.

నా చర్యకి ఒక్కక్షణం బిత్తరబోయారు ఇద్దరూ.

ఈసారి 'అమ్మా' అంటూ అమ్మని చుట్టేసాను.

అంగారకగ్రహం నుంచి అప్పుడే ఓ వింత మనిషి ఎగిరొచ్చి హఠాత్తుగా వారి ముందు ప్రత్యక్షమైనంత ఆశ్చర్యం వాళ్ళ కళ్ళల్లో..

ఎప్పుడొచ్చిందో ఏమో దూరంగా నిలబడ్డ మా అత్తగారు మమ్మల్ని చిరునవ్వుతో ప్రశాంతంగా చూస్తోంది.

ఈ మార్పుకి కారణం కొంతవరకూ ఊహకి అందుతోంది. ఈసారి నా కళ్ళు మా అత్తగారి పట్ల కృతజ్ఞతతో మెరిసాయి.

★ ★ ★

''ఇన్నాళ్ళూ ఆవిడ మంచి మనసు అర్థం చేసుకోక ఎంత నిర్దయగా ప్రవర్తించానో తలుచుకుంటే నామీద నాకే అసహ్యంగా ఉంది'' ఆ రాత్రి రమ్య కన్నీళ్ళు నా గుండెని తడిపేస్తుంటే అసలు కారణం తెలుసుకోవాలన్న ఉత్సుకతనీ, ఆత్రుతనీ అప్పటిదాకా అణచుకుంటున్న నేను ఇక ఆగలేక ''ఏం జరిగిందని'' ప్రశ్నించాను.

''మీరు క్యాంప్‌కి వెళ్ళిపోయాక నేనూ మా ఫ్రెండు పెళ్ళికని వైజాగ్ వెళ్ళాను. ముందే చెప్తే మీ అమ్మని వదిలిపెట్టి ఎక్కడికీ వెళ్ళకు అని ఎక్కడంటారో అని మీకూ చెప్పలేదు.

మా అమ్మనొక్కదాన్నే ఇంట్లో ఉంచి మా అన్నయ్యా వదినా ఎల్.టి.సి.మీద బెంగుళూరు, మైసూరు చూడ్డానికి వెళ్ళారు.

అమ్మకి ఎప్పటినుంచో కడుపులో గడ్డ ఉండేది. దాన్ని ఆపరేషను చేసి ఏనాటికైనా తీయక తప్పదని డాక్టర్లు చెప్పినా అన్నయ్య ఏవో ఆర్థిక కారణాలు చూపుతూ వాయిదా వేస్తూ వస్తున్నాడు. తీరా ఇప్పుడు నేనూ, అన్నయ్యా ఊళ్ళోలేని టైములో ఆ గడ్డ చితికి విపరీతమైన కడుపునొప్పితో మెలికలు తిరుగుతూ బాధపడుతుంటే పక్కింటి వాళ్ళు మా ఆఫీసుకి ఫోను చేశారుట.

నేను లీవుపెట్టి వైజాగ్ వెళ్ళానని తెలిసి కనీసం మీ అమ్మగారైనా ఇంట్లో ఉంటారు కదా అన్న ఆశతో ఇంటికొచ్చి మరీ అమ్మ పరిస్థితి వివరించారుట.

అత్తగారు వెంటనే బ్యాంకుకెళ్ళి మామగారు చనిపోతూ తన పేర్న బ్యాంకులో పెట్టిన డబ్బులు డ్రా చేసుకుని మా అమ్మని తానే దగ్గరుండి హాస్పిటల్లో చేర్పించారు.

చితికిపోయిన గడ్డతోపాటు గర్భసంచీ కూడా అత్యవసరంగా ఆపరేషను చేసి తీసేయాలనీ లేకపోతే శరీరం మొత్తం పాయిజన్‌గా మారే ప్రమాదం ఉందనీ చెప్పారుట.

వెంటనే అత్తగారు డబ్బులు కట్టి అమ్మకి ఆపరేషను చేయించారు. అమ్మకి హాస్పిటల్లో దగ్గరుండి అన్నీ చూసుకుంటూ చంటిపిల్లలా కాపాడారు. లేకపోతే పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో! నేను ఇంటికి వచ్చేసరికి అమ్మని మళ్ళీ ఈ కళ్ళతో చూసి ఉండేదాన్ని కాదు.

నా అదృష్టం కొద్దీ దేవతలాంటి అత్తగారు దొరికారు.

మా అమ్మకి పునర్జన్మ ప్రసాదించిన ఆవిడ నాకు అత్తగారు కాదు అమ్మ! ఆవిడ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేను'' కొంగుతో కళ్ళు ఒత్తుకుంటున్న రమ్యవంక ఆనందాశ్చర్యాలతో చూసాను.

''పాపం! ఆవిడ పొద్దున్న బాత్రూములో జారిపడితే మోచేతి దగ్గర దెబ్బ తగిలి బాగా వాచిందండీ! అందుకే చెయ్యి పైకెత్తలేకపోతూంటే నేనే 'అమ్మ'కి తల దువ్వి జడ వేస్తుంటే...అప్పుడే మీరు క్యాంపు నుంచి రావడం జరిగింది. అమ్మకోసం ఏ వృద్ధాశ్రమాన్నీ మాట్లాడే అవసరం లేదు. నేనెంత అదృష్టవంతురాలినో కదా! ఇప్పుడు నాకు ఇద్దరు అమ్మలు'' జరిగింది మొత్తం చెప్పేసి నా మెడ వంపులో మొహం దాచుకుని స్వాంతన పొందుతుంటే నేను ఓదార్పుగా ఆమె వెన్ను నిమురుతూ కొన్ని క్షణాలు మౌనంగా ఉండిపోయాను.

తర్వాత తేరుకుని అమ్మగదిలోకి వెళ్ళి ఆమె ఒడిలో తలపెట్టుకుని పడుకున్నాను.

అమ్మని ఆశ్రమంలో చేర్పిద్దామనుకున్న సంగతీ, క్యాంపులో ఆమెని వదిలి ఉండలేక నేను పడ్డ మానసిక సంఘర్షణ అంతా పూసగుచ్చుతూ అరచేతుల్లో మొహం దాచుకుని..


''అమ్మా! నన్ను క్షమిస్తావు కదూ!'' అంటూ చిన్నపిల్లవాడిలా ఏడ్చేసాను.

అమ్మ చిరునవ్వు నవ్వింది.

అయినా ఆమె కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లాయి.

ఆమె అమృతహస్తం నా తలని లాలనగా నిమురుతోంది.

ఆ నవ్వు 'నిన్ను క్షమించటమేంటిరా కన్నా' అన్న భావానికి సంకేతమవ్వగా నా శిరస్సుని అభిషేకిస్తున్న ఆమె అశ్రుకణాలు అక్షింతలై నన్ను దీవించాయి.



## మళ్ళీ వెలుగు..

**చాలాకాలం తర్వాత కన్పించిన మహిమా చాలా హుషారుగా ఉంది. కారణం ఏంటని ఆరాతీస్తే ఇప్పుడామె రూమర్లకి తావివ్వకుండా ఎంచక్కా సినిమా అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. అన్నట్టు ఆమె ఇప్పుడో సినిమాలో నటిస్తోంది. 'ఫిల్మ్ స్టార్' పేరుతో రూపొందుతున్న కొత్తచిత్రంలో ఆమె ఓ ప్రత్యేక పాత్రలో కన్పించనుంది. 'ఈ పాత్ర నాకు కొత్త ఇమేజ్‌ని తెచ్చిపెడుతుంది' అని ఎంతో ధీమాగా చెబుతున్న మహిమా మాటలు ఎంత నిజమవుతాయో చూద్దాం.**